ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 06.08.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్ లో కథన రీతులకు, కథలను చెప్పే ప్రక్రియకు ఎంతో ఘన చరిత్ర ఉందని నెట్ ఫ్లిక్స్ కో సీఈవో తో జరిపిన సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. తమ ఆధీనంలో ఉన్న భారతీయ జాలర్లను, వారి నౌకలను విడుదల చేయాలని భారత్ – శ్రీలంక కు విజ్ఞప్తి చేసింది.

3. ఒమాన్ తో హార్మూజ్ జల సంధికి సంబంధించిన ఒప్పందం ఖరారు తుది దశలో ఉన్నట్లు ఇరాన్ తెలియజేసింది.

4. 16వ ఇండియా జూనియర్ మెన్ హాకీ పోటీల సెమీ ఫైనల్స్ కు ఒడిస్సా, పంజాబ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్ జట్లు అర్హత సాధించాయి.

MORN NETFLIX - PM

నెట్ ఫ్లిక్స్ ఎంట ర్ టైన్మెంట్ సంస్థ సహ సీఈవో టెడ్ సరాన్డోస్ ప్రధానమంత్రి నరేంద్రమోడీతో న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. భారతదేశంలో కథన రీతులకు , కథలను చెప్పే ప్రక్రియకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని , అత్యుత్తమ నైపుణ్యం కలిగిన సృజనశీలురకు భారత్ పట్టుగొమ్మ అని మోదీ అన్నారు. గ్లోబల్ కంటెంట్ క్రియేషన్ కు భారత్ సరియైన వేదిక కాగలదని చెప్పారు. భారత్ మీడియా వినోద రంగాన్ని మరింత బలోపేతం చేసి , ప్రపంచ అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని NETFLIX co CEO అన్నారు. IICT - ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీస్ సంస్థ భాగస్వామ్యంతో

నెట్ఫ్లిక్స్ ఇండియా స్టోరీ టెల్లింగ్ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ఈ సందర్భంగా సంస్థ ఈ సందర్భంగా సారండోస్ చెప్పారు.

NSD

MORN. NITI AAYOG- REPORT RELEASE

REIMAGINING CARE: STRATEGIES FOR EMPOWERING CAREGIVERS IN VIKSIT BHARAT@2047 పేరిట నీతి ఆయోగ్ నివేదికను విడుదల చేసింది. వృద్ధి, సమ్మిళిత వృద్ధి సాధనకు సమగ్ర సంరక్షణ పర్యావరణ వ్యవస్థ కీలకమని ఈ నివేదిక తెలియజేసింది. నైపుణ్యం కలిగిన సంరక్షకులకు ప్రపంచ కేంద్రంగా భారతదేశ సామర్థ్యాలను బలోపేతం చేయడంలోను ఈ అంశాలు ముఖ్యమని పేర్కొంది. నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు డాక్టర్ అశోక్ కుమార్ లాహిరి మాట్లాడుతూ... ఈ రంగంలో భారతదేశ దీర్ఘకాలిక అభివృద్ధికి ఈ వ్యూహం కీలకమైందని చెప్పారు. సంరక్షణ అనేది కేవలం చికిత్సకే పరిమితం కాదని అన్నారు. వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల ప్రతినిధులు, ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్, ప్రపంచ బ్యాంక్, ఐక్యరాజ్య సమితి మహిళా విభాగం, అంతర్జాతీయ కార్మిక సంస్థ ఐ ఎన్ ఓ, కేర్ గివింగ్ సంస్థల ప్రతినిధుల సమక్షంలో ఈ నివేదికను నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు, ఇతర ఉన్నతాధికారులు విడుదల చేశారు.

NSD

SRI LANKA RELEASE INDIAN FISHERMEN

తమ ఆధీనంలో ఉన్న భారతీయ జాలర్లను, వారి నౌకలను విడుదల చేయాలని భారత్ – శ్రీలంక కు విజ్ఞప్తి చేసింది. దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో మానవతా ధృక్పధం సహాయకారి కాగలదని భారత్ చెప్పింది. మన విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ కొలంబో పర్యటన సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో జాలరుల అంశం ప్రస్తావనకు వచ్చింది. శ్రీలంక పర్యటన సందర్భంగా మిస్రీ దేశాధ్యక్షుడు అనుర కుమార దిశనాయకే, ప్రధానమంత్రి హరిణి అమరసూర్య, విదేశాంగ మంత్రి విజితా హేరత్, విదేశాంగ కార్యదర్శి అరుణి రానరాజా లతో విడివిడిగా సమావేశమయ్యారు. భారత్, శ్రీలంకల మధ్య జాలరుల అంశం అనేక దశాబ్దాలుగా సమస్యాత్మకంగా ఉన్న విషయం తెలిసిందే. పాక్ జలసంధిలో మన జాలరులపై లంక

నావికాదళ అధికారులు కాల్పులు జరపడం, వారి నౌకలను స్వాధీనం చేసుకోవడం వంటి సంఘటనలు పలు దశాబ్దాలుగా కొనసాగుతూ వస్తుండడంతో ఈ అంశాన్ని సహకార స్ఫూర్తితో పరిష్కరించాలని భారత్ కోరుతోంది.

NSD

INDIA-PAKISTAN:

పాకిస్థాన్ ఆక్రమిత జమ్ము కశ్మీర్ ప్రాంతంలో సాగుతున్న రక్తపాతాన్ని తక్షణమే నిలిపివేయాలని, తన భూభాగం నుండి కార్యకలాపాలు సాగిస్తున్న ఉగ్రవాద నెట్‌వర్క్ లపై నమ్మదగిన, ధ్రువీకరించదగిన తిరుగులేని చర్యలు తీసుకోవాలని భారతదేశం పాకిస్థాన్‌ను గట్టిగా కోరింది. అలాగే , చట్టవిరుద్ధంగా, బలవంతంగా ఆక్రమించుకున్న భారత భూభాగాలన్నింటినీ వెంటనే ఖాళీ చేయాలని స్పష్టం చేసింది. పాకిస్థాన్ విదేశాంగ మంత్రి 'యౌమ్-ఇ-ఇస్తేహసల్' పై చేసిన వ్యాఖ్యలపై మీడియా అడిగిన ప్రశ్నలకు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ సమాధానమిస్తూ... జమ్మూ కాశ్మీర్ , లడఖ్ కేంద్రపాలిత ప్రాంతాలు ఎప్పటికీ భారతదేశంలో అంతర్భాగమని, అవిభాజ్య అంగాలని పునరుద్ఘాటించారు.

బైట్ ... జైశ్వాల్

NSD

MORN. JOSHI-EDUCATION

భారత విద్యారంగాన్ని బలోపేతం చేసే వివిధ పథకాలు, విధానాలను కేంద్ర విద్యా శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి నిన్న సీనియర్ అధికారులతో సమీక్షించారు. విద్యా రంగంలో నాణ్యత, సమ్మిళితత్వాలను అభివృద్ధి చేసేందుకు కీలక కార్యక్రమాల పటిష్ట అమలుకు సంబంధించిన అంశాలను సమావేశంలో చర్చించామని మంత్రి సోషల్ మీడియా పోస్ట్ ద్వారా వెల్లడించారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు భవిష్యదభిముఖ విద్యా వ్యవస్థ తయారీకి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రహ్లాద్ జోషి పునరుద్ఘాటించారు.

NSD

J&K 370

370, 35 ఏ అధికరణాల రద్దుకు సంబంధించి ఏడేళ్ళ క్రితం తీసుకున్న నిర్ణయం వల్ల జమ్మూ కాశ్మీర్, లద్దాక్ ప్రజల జీవితాల్లో సమూలమైన సాకారాత్మక మార్పులు సంభవించాయని , ఆ ప్రాంతాలు మునుపెరుగని అభివృద్ధిని చవి చూశాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. మౌలిక వసతులు విస్తృతమయ్యాయని, విద్య, వైద్య, వ్యవస్థాపక, క్రీడా రంగాల్లో అవకాశాలు ఎన్నో రెట్లు పెరిగాయని చెప్పారు. రాజ్యాంగ అమలు పటిష్టపడటంతో దశాబ్దాల పాటు రాజ్యాంగ హక్కులు కోల్పోయిన మహిళలు , అణగారిన వర్గాల వారికి వారి హక్కులు తిరిగి లభించాయని, వారు సాధికారులయ్యారనీ అన్నారు.

NSD

JAISHANKAR-AFRICA DAY

దేశ రాజధాని న్యూఢిల్లీలో నిన్న ఏర్పాటైన ఆఫ్రికా డే వేడుకల్లో పాల్గొన్న విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఆఫ్రికాకు అతిపెద్ద వాణిజ్య, పెట్టుబడి భాగస్వామి అయినందుకు భారత్ గర్విస్తోందని, గత ఏడాది ఇరు దేశాల మధ్య వాణిజ్యం 93 బిలియన్ల మేర జరిగినట్లు చెప్పారు. మన దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని స్థానిక నైపుణ్యాలను మెరుగు పరిచేందుకు భారత్ - ఆఫ్రికాతో సమ్మిళిత డిమాండ్ ఆధారిత అభివృద్ధి సహకారాన్ని వాంచిస్తోందని అన్నారు. సామ్రాజ్య వాదానికి పాలనకు వ్యతిరేకంగా చేసిన పోరు సహా భారత్, ఆఫ్రికాల మధ్య చారిత్రక, సాంస్కృతిక బంధాలు బలమైనవని అన్నారు. అభివృద్ధి చెందుతున్న గ్లోబల్ సౌత్ కు భారత్ కట్టుబడి ఉందని, భారతదేశ జీ-20 అధ్యక్షతన కాలంలో ఆఫ్రికా యూనియన్ శాశ్వత హోదా కల్పన ఇందులో భాగమేనని జైశంకర్ వ్యాఖ్యానించారు.

బైట్ ... జైశంకర్, కేంద్ర మంత్రి

NSD

IRAN OMAN AGREEMENT

ఒమాన్ తో ఆర్మూజ్ జల సంధికి సంబంధించిన ఒప్పందం ఖరారు తుది దశలో ఉన్నట్లు ఇరాన్ తెలియజేసింది. వచ్చే వారంలో ఈ ప్రకటన విడుదల అయ్యే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఒప్పందం ఖరారైతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు

ఎంతో కీలకమైన జలసంధి తిరిగి ప్రారంభమవడం తద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై భారం తొలిగిపోయి యుద్ధం ముగింపుకి దారి తీయవచ్చని భావిస్తున్నారు. అయితే ఇరాన్ ఓడరేవుల అమెరికా విధించిన ఆంక్షలను అమెరికా రద్దు చేస్తే ఒప్పందం కుదరవచ్చు. ఒప్పందం కుదిరినప్పటికి ఆర్మూజ్ జలసంధిపై తన పట్టును పూర్తిగా వదులుకోబోమని ఇరాన్ స్పష్టం చేసింది.

NSD

LS VAISHNAW ONLINE:

పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలకు సంబంధించిన నష్టాల పట్ల ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని కేంద్ర ఎలక్ట్రానిక్స్ , ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో తెలిపారు. హానికరమైన కంటెంట్, సైబర్ బైయింగ్, ఆన్‌లైన్ దోపిడీ డిజిటల్ వ్యసనం వంటి ముప్పుల నుండి పిల్లలను రక్షించడానికి ప్రభుత్వం అంతర్జాతీయ పరిణామాలను నిరంతరం గమనిస్తోందని పేర్కొన్నారు. కాగా , బాలల లైంగిక వేధింపులకు చెందిన కంటెంట్ , డీప్ ఫేక్ కంటెంట్, వేదిక నిర్వహణలో దొర్లుతున్న తప్పులకు సంబంధించి మెటా CEO మార్క్ జుకర్ బర్గ్ భారత ప్రభుత్వానికి క్షమాపణలు తెలియజేశారు.

NSD

HOCKEY

16వ ఇండియా జూనియర్ మెన్ హాకీ పోటీల సెమీ ఫైనల్స్ కు ఒడిస్సా, పంజాబ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్ జట్లు అర్హత సాధించాయి. కోయంబత్తూర్ లో జరిగిన డివిజన్ ఏ మ్యాచుల్లో పంజాబ్ కర్ణాటకను 5-2తో, ఒడిస్సా-హర్యానాను 5-1 తో, జార్ఖండ్-ఉత్తరప్రదేశ్ ను షూట్ అవుట్ లో, మధ్యప్రదేశ్ దాద్రానగర్ హవేలిపై 7-3 గోల్స్ తో ఓడించి సోమీ ఫైనల్స్ కు చేరాయి. ఇవాళ జరగబోయే సెమీ ఫైనల్స్ లో పంజాబ్-ఒడిస్సాతో, జార్ఖండ్, మధ్యప్రదేశ్ తో పోటీ పడతాయి.

NSD

RBI - MPC - REPO

నిన్న సమావేశమైన రిజర్వ్ బ్యాంకు ద్రవ్య పరిపతి విధాన కమిటీ ఎంపీసీ , కీలక విధాన రెపో రేటులో ఎటువంటి మార్పులు లేకుండా 5.25 శాతం వద్దనే ఉంచాలని నిర్ణయించింది. తటస్థ వైఖరిని కొనసాగిస్తూనే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అభివృద్ధి లక్ష్యాలను 6.6 నుంచి 6.7 కు పెంచాలని నిర్ణయించింది.

NSD

TRIPTI MP-I 06-08-2026

MORN. PM - NETFLIX CO-CEO

Prime Minister Narendra Modi met the Co-CEO of Netflix, Ted Sarandos in New Delhi. The Prime Minister said in a social media post that India has a rich tradition of storytelling and an extraordinary pool of creative talent, which can be leveraged to strengthen the country's position as a global hub for content creation. Mr Modi said that they discussed the immense potential of India's media and entertainment sector.

Meanwhile, Netflix India has said, the two leaders discussed their shared vision of taking India's media and entertainment industry to the global stage. The streaming platform also announced the launch of the Netflix India Storytelling Initiative, an investment aimed at nurturing the next generation of India's creative talent through skilling and education partnerships with the Indian Institute of Creative Technologies (IICT) and the National Film Development Corporation.

<><><>CB/VISHNU/0544

TRIPTI MP-I 06-08-2026

MORN. NITI AAYOG- REPORT RELEASE

NITI Aayog has released a report titled Reimagining Care: Strategies for Empowering Caregivers in Viksit Bharat@2047. The report envisions a comprehensive caregiving ecosystem as a key pillar of inclusive growth and social development while strengthening India's potential as a global hub for skilled caregiving professionals. Speaking on the occasion, Vice Chairperson Dr. Ashok Kumar Lahiri said, with the release of the report, NITI Aayog is addressing a strategic imperative that lies at the heart of India's long-term growth and social cohesion. He said the focus is on caregiving, not medical treatment, adding that care is much more encompassing than treatment.

The report was released by Vice Chairperson, NITI Aayog Member

Dr. R. Balasubramaniam and Chief Executive Officer Nidhi Chhibber in the presence of senior officials from Central Ministries. Representatives of international organisations, including the World Health Organization, UNICEF, the World Bank, UN Women, the International Labour Organization and other caregiver organisations were also present.

<><>cb/NITIKA/PRIYA/0458

TRIPTI MP-I 06-08-2026

MORN. JOSHI-EDUCATION

Union Education Minister Pralhad Joshi held a meeting with senior officials of the Education Ministry to review ongoing initiatives and discuss key priorities for strengthening India's education sector. In a social media post, Mr Joshi said, during the meeting, they deliberated on measures to enhance the quality, accessibility and inclusiveness of education while accelerating the effective implementation of flagship programmes. The Minister also reaffirmed the Government’s commitment to building a future-ready education ecosystem that empowers every learner and contributes to the vision of Viksit Bharat.

PRIYA/0534

India has advised Pakistan to stop the bloodshed in Pakistan-occupied Jammu and Kashmir (PoJK), take credible, verifiable, and irreversible action against terror networks operating from its soil, and immediately vacate all Indian territories under its illegal and forcible occupation. In response to media queries regarding comments made by Pakistan Foreign Minister on the so-called Youm-e-Istehsal, External Affairs Ministry spokesperson Randhir Jaiswal said the world is not fooled by these orchestrated spectacles. India has categorically rejected attempts by Pakistan to observe the so-called Youm-e-Istehsal. Mr Jaiswal said the Union Territories of Jammu and Kashmir and Ladakh are, have always been, and shall forever remain an integral and inalienable part of India. He stressed that the constitutional changes made on 5th August, 2019, are entirely an internal matter of India. These decisions have brought unprecedented socio-economic development, good governance, and democratic empowerment to the people of the region. The spokesperson said Pakistan has no locus standi to comment on matters that are strictly internal to India.

Mr Jaiswal said Pakistan's desperate attempts to peddle falsehoods are intended solely to deflect international attention from its own dismal human rights record and its status as the global epicenter of terrorism. He added that the international community is currently witnessing the brutal suppression of fundamental rights in PoJK. Recent weeks have seen Pakistani security forces resort to lethal violence, targeted killings, and

draconian bans to silence peaceful civil rights protests led by the local populace. The spokesperson pointed out that such state-sponsored violence against unarmed civilians exposes the profound hypocrisy of the Pakistani establishment.

SRI LANKA RELEASE INDIAN FISHERMEN

India has urged Sri Lanka to cooperate in the early release of Indian fishermen and their boats detained by its authorities, while reiterating that a humanitarian approach should guide the handling of the long-pending issue. The matter figured prominently during Foreign Secretary Vikram Misri's discussions with the Sri Lankan leadership during his official visit to Colombo. Mr Misri arrived in Colombo yesterday for a day-long visit. He held separate meetings with President Anura Kumara Dissanayake, Prime Minister Harini Amarasuriya, Foreign Minister Vijitha Herath and Foreign Secretary Aruni Ranaraja. During the talks, Mr Misri discussed issues pertaining to fishermen and requested Sri Lanka’s cooperation for the early release of fishermen and boats detained in the island nation. The fishermen issue is a contentious one in the ties between India and Sri Lanka, with Lankan Navy personnel even firing at Indian fishermen in the Palk Strait and seizing their boats in several alleged incidents of illegally entering Sri Lankan territorial waters.

TRIPTI MP-I 06-08-2026

JAISHANKAR-AFRICA DAY

External Affairs Minister Dr S Jaishankar has said, India stands for inclusive, demand-driven development cooperation with Africa that enhances local capacity to support national priorities. Speaking on the occasion of Africa Day in New Delhi yesterday, Dr Jaishankar noted that India is proud to be one of Africa's largest trade and investment partners and the bilateral trade between the two nations stood at 93 billion last year. He added that India has also emerged as one of the top investors in Africa, with cumulative investments exceeding 80 billion dollar.

[S/B- DR S JAISHANKAR]

Dr Jaishankar said, India’s approach to Africa is guided by the ten principles outlined by Prime Minister Narendra Modi during his address to the Ugandan Parliament in 2018. He added these principles enshrine Africa among the top priorities of India with engagements through demand driven development partnerships, open markets for trade and investment, digital revolution for Africa’s development.

The External Affairs Minister stressed that India’s enduring commitment to the Global South and the African Continent is reflected in

the inclusion of the African Union as a permanent member of G20 during India’s presidency.

<<>> CB/PRIYA/0506

TRIPTI MP-II 06-08-2026

IRAN OMAN AGREEMENT

Iran has said it is in the final stage of drafting an agreement with Oman over the Strait of Hormuz. US President Donald Trump has said a deal could be announced this week. If finalised, the agreement could potentially reopen the strategic waterway, ease pressure on the global economy and help bring an end to the war. However, the agreement is likely to depend on the United States lifting its blockade on Iran's ports. Iran has said it wants to retain some measure of control over the Strait of Hormuz and will not revert to its pre-war status as an open international waterway. Amid a wider diplomatic effort in the region, Iran and Oman have been engaged in bilateral talks regarding the strait that they each control through northern and southern channels. Iran reported significant progress in the talks and said both inward and outward journeys would pass through Iranian waters.

There was no immediate U.S. comment on the proposal. While President Donald Trump has said a deal reopening the strait is imminent, U.S. officials have repeatedly insisted they would never agree to Iran controlling access to the world's most important trade route for energy supplies. Meanwhile, Iran has warned Gulf states that any new U.S. attack on its territory would trigger retaliation against critical energy infrastructure across the region, according to five sources, as Tehran seeks to raise the cost of military action by threatening Washington's closest regional allies.

VISHAL/PTI/NET/0608

TRIPTI MP-II 06-08-2026

JR. MEN NATIONAL HOCKEY

In Hockey, teams from Odisha, Punjab, Jharkhand and Madhya Pradesh have advanced to the semifinals of the 16th India Junior Men National Championship Division 'A' after winning their quarterfinal matches in Coimbatore, Tamil Nadu yesterday. Punjab defeated Karnataka 5-2, Odisha beat Haryana 5-1, Jharkhand edged past Uttar Pradesh in a shootout after a 3-3 draw, and Madhya Pradesh overcame Dadra & Nagar Haveli and Daman & Diu 7-3. In today's semifinals Odisha will face Punjab, while Jharkhand will take on Madhya Pradesh in coimbatore.

VISHAL/CB/0436